# తమిళనాడులో అగ్నిప్రమాదం



తమిళనాడు, యదార్థవాది ప్రతినిధి, జనవరి 26: తమిళనాడు తిరువొత్తియూర్‌లోని తులసీరాం ప్రాంతంలోని పేపర్ గోదాములో ఆదివారం భారీ అగ్ని ప్రమాదం జరిగింది. సుమారు రూ.3 కోట్లకు పైగా కాగితం, కార్డ్‌బోర్డ్ నిల్వలు అగ్నికి ఆహుతయ్యాయని అధికారులు తెలిపారు. నగర పోలీస్ ఉన్నతాధికారి అందించిన సమాచారం ప్రకారం.. తిరువొత్తియూర్‌లోని తులసీరాం ప్రాంతంలోని గోదాములో ఆదివారం ఉదయం అగ్ని ప్రమాదం జరిగింది. మూసివుంచిన శ్వాసతీసుకోవడంలో ఇబ్బందికి గురయ్యారు. కాగితపు బారెల్స్ ఉండటంతో మంటలు వేగంగా వ్యాపించాయి. సుమారు ఐదు ఫైరింజన్లతో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. కారు డీలర్లకు పంపిణీ చేసేందుకు గోదాము యజమాని సెల్వప్రకాష్ కాగితం, కార్డ్‌బోర్డ్ లను నిల్వ చేసినట్లు సమాచారం. ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# కర్తవ్యపథ్‌లో జాతీయ జెండా ఆవిష్కరించిన రాష్ట్రపతి

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి జనవరి 26: దేశ రాజధాని ఢిల్లీలో కర్తవ్యపథ్ ఘనంగా 76వ గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించి, సైనిక బలగాల నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ ఏడాది గణతంత్ర దినోత్సవము మరింత ప్రత్యేకంగా ఉండడంతో త్రివిధ దళాలు సంయుక్త గా ఒక సకటాన్ని తీసుకురావడం కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.. ఇక ఈ వేడుకలను ఇండోనేషియా అధ్యక్షుడు ప్రభోవో సుబియాంటో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు..



2వ పేజీలో...

# వైభవంగా 'తేనీటి విందు'

## హాజరైన సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులు



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 26: రాజ్ భవన్ లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఇచ్చిన 'తేనీటి విందు' కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి,

# రాష్ట్ర ప్రగతికి వ్యవసాయం వెన్నుముక

- -25 లక్షల మందికి పైగా రైతులకు రుణమాఫీ
- -సన్నరకం వడ్లకు 500ల బోనస్
- -గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- -పరేడ్ గ్రౌండ్ లో 76వ గణతంత్ర వేడుకలు
- -త్రివర్ణ పత్తాకం ఎగరవేసిన గవర్నర్



2వ పేజీలో...

# ఘోర రోడ్డు ప్రమాదం

- -పట్టీ కొట్టిన కంటైనర్
- -రెండు ఆటోలపై ఉక్కుస్తంభాలు
- -నలుగురు మృతి, ఇద్దరికి తీవ్ర గాయాలు
- -వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై ఘటన
- -మద్యం మత్తులో కంటైనర్ డ్రైవర్



2వ పేజీలో...

# ఏపి శకటంపై ఏటికొప్పాక బొమ్మలు

## ఏపి సిఎం చంద్రబాబు ప్రసంశ



అమరావతి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 26: గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో అనేక రాష్ట్రాలను ప్రతిబింభిస్తూ శకటాల ప్రదర్శన జరిగింది. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌కి సంబంధించి ఏటికొప్పాక బొమ్మల కొలువు శకటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ.. ఆసక్తికర ట్వీట్ చేశారు. 'బొమ్మలమ్మ.. బొమ్మలు' అంటూ సాగే పాటతో ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో సాగిన శకటాల పరంపరలో ప్రత్యేక ఆకర్షణగా మన ఏటికొప్పాక బొమ్మల కొలువు నిలిచిందని తెలిపారు. మన ఏటికొప్పాక బొమ్మల శకటం ప్రధాని నరేంద్రమోడితో సహా ప్రముఖులందరిని ఆకట్టుకున్నదని తెలిపారు. దీనికి కారణభూతులైన వారందరిని చంద్రబాబు మనస్పూర్తిగా అభినందిస్తున్నట్లు తెలిపారు.

# యూనివర్సిటీలపై కేంద్ర పెత్తనమేంటి..!

- -కేంద్రం బిసీలను నియమిస్తానంటే కుదరదు
- -తెలంగాణ పై అవగాహన కలిగిన ప్రొఫెసర్లను వీసీలుగా నియమించాం
- -మరో 10 ఏళ్లు కాంగ్రెస్ దే అధికారం
- -పద్మ అవార్డుల్లో ను తెలంగాణపై కేంద్రం వివక్ష
- -డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో 15 అడుగుల అంబేద్కర్ కాంస్య విగ్రహ ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 26: కేంద్ర ప్రభుత్వం యుజిసి నిబంధనల పేరుతో రాష్టంలోని యూనివర్సిటీలపై పెత్తనం చేస్తామంటే ఒప్పుకునేది లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దీనికి సంబంధించిన ముసాయిదా రాష్ట్రాలకు పంపిందని, తాము దీనికి మా ప్రజా ప్రభుత్వం వ్యతిరేకిస్తున్నామని, యూజీసీ కొత్త నిబంధనలు రాజ్యాంగం పై దాడి వంటివేనని, రాష్ట్రాలపై కేంద్రం లోఉన్న బిజెపి దండయాత్ర చేస్తుందని ఇలాంటి విధానాలతో రాజ్యాంగం మనుగడ సాగిస్తుందా? అని ప్రశ్నించారు.



2వ పేజీలో...

# ట్యాపింగ్ కేసులో బిజేపీ ప్రభుత్వం సహకరిస్తుందా..!

2వ పేజీలో...



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి 26: బీఆర్ఎస్ పెద్దల్ని బుక్ చేయడానికి తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదంటే అవుననే అనిపిస్తుంది.. ఫోన్ ట్యాపింగ్ కేసులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ పెద్దల్ని బుక్ చేయడానికి తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు.

# దేశం కోసం బీజేపీ చేసింది ఏముంది..!

-కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే



2వ పేజీలో...

# పురపాలికల్లో ప్రత్యేకాధికారుల పాలన

- -120 మున్సిపాలిటీలు, 9 కార్పొరేషన్ లలో ముగింపు..
- -నేటి నుండి ప్రత్యేక అధికారుల పాలన



2వ పేజీలో...



తెలంగాణ రాష్ట్ర హైకోర్టు యాక్టింగ్ ప్రధాన న్యాయమూర్తి సుజోయ్ పాల్, కేంద్ర బొగ్గు గనుల మంత్రి, జి కిషన్ రెడ్డి, కన్హా శాంతివనం వ్యవస్థాపకులు కమలేష్ డి పటేల్, రాష్ట్ర క్యాబినెట్ మంత్రులు, ఉత్తం కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణ రావు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సిఎస్ శాంతకుమారి పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులుబీ అనేక మంది రాష్ట్ర ప్రముఖులు హాజరయ్యారు. ముందుగా, ఈ కార్యక్రమంలో 'గవర్నర్ ప్రతిభా పురస్కారాలు-2024' కు ఎంపికైన సభ్యులకు గవర్నరు చేతుల మీదుగా అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం చేశారు. గవర్నర్ ప్రతిభా పురస్కారాలు-2024 అవార్డులకు ఎంపికైన సభ్యుల వివరములు ప్రత్యేక జీవితకాల సాఫల్య పురస్కారం: డాక్టర్ జి. చంద్రశేఖర్ రెడ్డి, ఐ.ఎఫ్.ఎస్., (పర్యావరణ పరిరక్షణ) వ్యక్తిగత విభాగము: దుశర్ల సత్యనారాయణ (పర్యావరణ పరిరక్షణ), అరికపూడి రఘు (వికలాంగుల సంక్షేమం), జీవన్‌జీ దీప్తి (ఆటలు మరియు క్రీడలు), శ్రీమతి పి.బి. కృష్ణ భారతి (సంస్కృతి), ప్రొఫెసర్ యం. పాండు రంగారావు (సంస్కృతి) సంస్థాగత





విభాగము: ధ్రువాంశ్ ఆర్గనైజేషన్ (పర్యావరణ పరిరక్షణ), ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ (వికలాంగుల సంక్షేమం), ఆదిత్య మెహతా ఫౌండేషన్ (ఆటలు మరియు క్రీడలు), సంస్కృతి ఫౌండేషన్ (సంస్కృతి) లు..

అన్నారు. ఆదివారం ఆమె మీడియా సమావేశం పత్రిక సమావేశంలో మాట్లాడుతూ ఐదు సంవత్సరాల పదవి కాలం లో 119 కోట్లతో వికారాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి జరిగిందని, పట్టణ అభివృద్ధికి సహకరించిన అందరు నాతోటి పాలకవర్గంలోని, కౌన్సిలర్లకు ప్రత్యేక ధన్యవాదాలు ఈ సందర్భంగా తెలిపారు. ఇందుకు గౌరవ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కృషితో వికారాబాద్ మున్సిపాలిటీకి 80 కోట్ల రూపాయలు ఇమద్యనే వారు మంజూరు చేయించారని, .వికారాబాద్ అభివృద్ధి విషయంలో ప్రజల సహకారం నాకు ఎంతో లభించిందని నా వార్డు ప్రజలకు నేను ఎప్పటికీ కృతజ్ఞతగా ఉంటానని, ఐదు సంవత్సరాలు మున్సిపల్ చైర్ పర్సన్ గా పదవిలో నేను ఏంటో అనుభవం నేర్చుకున్నాను. ఐదు సంవత్సరాల పదవి కాలంలో బాధ పడ్డ రోజులు కూడా చాలానే ఉన్నాయి.. నా రాజకీయ కార్యాచరణ కొనసాగుతుందని కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని, కరోనా సమయంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాం ఐదు సంవత్సరాల పదవీకాలంలో రాజకీయ అనుభవం లేకున్నా ప్రజలతో మమేకమై అభివృద్ధి విషయంలో ఎక్కడ కూడా రాజీ పడలేదాని, ఇందుకు జిల్లా కలెక్టర్లకు అధికారులకు చాల సహకరించారని తెలిపారు.

# యూనివర్సిటీలపై కేంద్ర పెత్తనమేంటి.!

**మొదటిపేజీ తరువాయి...**





అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోని అధికార విభజన ఉందని గుర్తు చేశారు. భవిష్యత్తులో ఇలాంటి నిర్ణయాలను అడ్డుకునేందుకు ప్రొఫెసర్లు విద్యావేత్తలు అవసరమైతే నిరసన కార్యక్రమాలకు కూడా సిద్ధం కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం జూబ్లీహిల్స్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వతీక విశ్వవిద్యాలయంలో 15 అడుగుల కౌన్సిలర్ విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం విశ్వవిద్యాలయం ఆవరణలో నాలుగు భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేసి మాట్లాడుతూ యూనివర్సిటీలపై రాష్ట్రానికి ఉండే హక్కును కేంద్రం ఎలా లాక్ ఉ ంటుందని ప్రశ్నించారు ఈ కుట్రలను ఎలాగైనా అడ్డుకుంటామని, యుజిసి నిబంధనలపై తమిళనాడు, కేరళ, ఏపీ ముఖ్యమంత్రిలతో మాట్లాడతానని కేంద్రం చేస్తున్న మార్పులను మేధావులు విద్యావేత్తలు క్షుణ్ణంగా పరిశీలించాలని ఈ సందర్భంగా కోరారు త్వరలో అన్ని విశ్వవిద్యాలయాల్లోని ఖాళీలను భర్తీ చేయడానికి రూపొందిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. సీనియర్ ప్రొఫెసర్ల సేవలను ఉపయోగించుకునేలా వారి పదవి విరమణ వయస్సును 65 ఏళ్లకు పెంచే ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ సమాజంపై అవగాహన కలిగిన సామాజిక సమీకరణాలను దృష్టిలో పెట్టుకొని నియమించాలన్నారు. అంబేద్కర్ విశ్వవిద్యాలయం విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ అందిస్తామని లక్ష మంది దళిత పేద విద్యార్థులకు ఉన్నత విద్యావంతుడుగా తీర్చిదిద్దే కార్యక్రమం అమలు అంశాన్ని పరిశీలిస్తున్నామని. రంగుల గోడలు అద్దాలమేడలు అభివృద్ధి కాదని, అంబేద్కర్ చెప్పిన విధానం సామాజిక స్ఫూర్తితో ప్రభుత్వ పథకాలు సేవలు చిట్టచివరి వ్యక్తికి అందినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. రాష్ట్రంలో మరో 10 సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటుందని అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పద్మ అవార్డుల విషయంలో కూడా తెలంగాణపై వివక్ష చూపిందని, పొరుగున ఉన్న రాష్ట్రం ఏపీకి 5 అవార్డులు ఇచ్చినప్పుడు తెలంగాణకు నాలుగైదు అయిన ఇస్తే బాగుండేదని, ఈ వివక్ష పై త్వరలో ప్రధానమంత్రి కి లేఖ కూడా రాస్తానని మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ ఇవ్వడాన్ని తమ ప్రభుత్వం స్వాగతిస్తుందని అన్నారు.

# రాష్ట్ర ప్రగతికి వ్యవసాయం వెన్నుముక

**మొదటిపేజీ తరువాయి...**

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి 26: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గణతంత్ర వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో త్రివర్ణ పతాకం ఎగరవేసిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ.. పోలీసులను గౌరవిద్దాం స్వీకరించారు ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు ఎమ్మెల్యే ఉన్నతాధికా రులు ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ వ్యవసాయం రాష్ట్ర ప్రగతికి వెన్నుముక.. తెలంగాణ ప్రజా ప్రభుత్వం 25 లక్షల మందికి పైగా రుణమాఫీ చేశామని కర్షకులకు రైతు భరోసా అందిస్తుందని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ, ఆత్మీయ భరోసా ఇస్తున్నామని సన్న రకం వడ్లకు 500 బోనస్ 2024 వానాకాలంలో ఒకటి. 59 కోట్ల టన్నుల దాన్నే ఉత్పత్తి జరిగిందని, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మహిళలందరికీ ఉచిత బస్సు సౌకర్యం మహిళలకు రూపాయలు 4500 కోట్ల ఆదాయం అయ్యిందని 50 లక్షల పేద కుటుంబాలకు గృహలక్ష్మి విద్యుత్ అందిస్తున్నామని, యువత సాధికారత కోసం యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేశాం.. ప్రజా ప్రభుత్వం తెలంగాణ సంస్కృతికి పెద్దపీట వేస్తుందని గీత రచయిత అందెశ్రీ రాసిన జయజయహే గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించుకున్నామని తెలిపారు..

## పురపాలికల్లో ప్రత్యేకాధికారుల పాలన

**మొదటిపేజీ తరువాయి...**

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 26: పురపాలికల్లో ప్రత్యేకాది కారుల పాలన నేటినుండి 120 మున్సిపాలిటీలు, 9 కార్పొరేషన్ లలో నేటి ఆదివారం అర్ధ రాత్రి ముగియనున్న పాలకవర్గాల కాలపరిమితి.. మున్సిపాలిటీ ల్లో పాలకవర్గాల కాలపరిమితి ముగుస్తుండడంతో ప్రత్యేక అధికారుల పాలనకు ప్రభుత్వ నిర్ణయం, నస్పూర్ మున్సిపాలిటీ మంచిర్యాల, కొత్తపల్లి కరీంనగర్ లో విలీనంతో 128 పురపాలికలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఉత్తర్వు సంఖ్య 15 ను జారీ చేసిన ఆ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం దాన కిషోర్..

## కర్తవ్యపథ్‌లో జాతీయ జెండా ఆవిష్కరించిన రాష్ట్రపతి

**మొదటిపేజీ తరువాయి...**



ఈ వేడుకల ప్రధాని నరేంద్ర మోడీ, ఉ పరాష్ట్రపతి జగదీప్ ధనకడ్, లోకసభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర మంత్రులు, ప్రతిపక్ష నేతలు, సినీ ప్రముఖులు తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్వర్ణిమ్ భారత్, విరసత్ ఔర్, వికాస్ అనే రూపకల్పన చేయడం విశేషం. శకటాలను రూపకల్పన చేయడం విశేషం సైనిక సామర్థ్యాలను ప్రదర్శించే బ్రహ్మోస్, ఆకాష్ క్షిపణులు, పినాక మల్టీ బ్యారెల్ రాకెట్ లు పెరేడ్ లో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. రిపబ్లిక్ పెరేడ్ 9 కిలోమీటర్ల మేర రాష్ట్రపతి భవన్ నుండి ఎర్రకోట వరకు కొనసాగింది ఈ పరేడ్ లో 31 శకటాలు ప్రదర్శించ బడ్డాయి.. వీటిలో వివిధ రాష్ట్రాలు కేంద్ర శాఖలు యూటీలు లకు చెందిన శకటాలు ఉ న్నాయి ఈ విధంగా భారత దేశ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటూ దేశంలోని సైనిక శక్తి సాంస్కృతిక సంపదను ప్రదర్శించడమే కాకుండా ప్రజలలో దేశభక్తి ఐక్యతను మరింత పెంచుకునేలా చర్యలు చేపట్టింది..

# ఘోర రోడ్డు ప్రమాదం

వరంగల్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 26: వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై 18 టైర్ల భారీ కంటైనర్ పెద్ద పెద్ద ఉక్కు స్తంభాలు లోడుతో వెళ్తోంది డ్రైవింగ్ సీట్లోకి పుట్టినాడు ఘాటుగా మద్యం తాగి ఆ మత్తులో నడుపుతున్నాడు అతని నిర్లక్ష్యమే ఘోర రోడ్డు ప్రమాదానికి కారణమైంది కుటుంబాన్ని చిత్రం చేసింది మధ్యమధ్యలో జరుగుతున్న డ్రైవర్ కంటైనర్ పై నియంత్రణ కోల్పోవడంతో అదుపుతప్పి పార్టీ కొట్టింది ఈ లోపు అందులోని ఉక్కు స్తంభాలు పక్కనే వెళు తున్న రెండు ఆటోలపై పడ్డాయి ఆటోలో ప్రయాణిస్తున్న చీమల్ల నలిగిపోయారు ప్రమాదంలో తండ్రి ఇద్దరు కుమార్తెలు కుమారుడు ఇలా ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృత్యువాత పడ్డారు మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఇంటి పెద్ద భార్య మరో కుమారుల మధ్య కొట్టుమిట్టాడుతున్నారు, ఈ ఘోర రోడ్డు ప్రమాదం వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై మాను రు పోలీస్ పెట్రోల్ బంక్ వద్ద ఆదివారం ఉదయం సంభవించింది అక్కడ గీత భాగంగా మారింది మృతులు క్షతగాత్రులత మధ్యప్రదేశ్ నుండి వలస వచ్చిన జీవులు వంట కోసం ఉపయోగించి కత్తిపీటలు కత్తులు తయారుచేసి అమ్ముకునే పుట్టపోసుకునే బతుకు జీవులు మధ్యప్రదేశ్ భూపాల్ లోని లలితా నగర్ ప్రాంతానికి చెందిన లోపిట సంతోష్ 48 భార్య మా అబ్బాయి 40 కుమార్ ముకేష్ చౌహాన్ కన్నా జపాన్ 7 కూతుర్లు ఆర్థిక కుమార్ కిరణ్, చౌహాన్ 12 తో కలిసి 9 నెలల క్రితం వరంగల్ శివారులో మాము నూరు వచ్చారు ఆయన కుటుంబంతో పాటు గోపాల్ నుంచి మరో వారి కుటుంబాలు వలస వచ్చే వీరంతా తాము తయారు చేస్తున్న వస్తువులను వరంగల్కు తీసుకెళ్లి అమ్ముతుంటారు ఆదివారం సంతోషం సభ్యులంతా ఒకే ఆటోలో మా నూరు నుండి వరంగల్ కు బయలుదేరారు ఇక కరీమాబాద్ తోట ప్రాంతానికి చెందిన మరో ఆటో అయినవోలు నుండి వరంగల్ వైపు వెళు ంది ఈ రెండు అటోలు మామునూరు పెట్రోల్ బంక్ వద్ద ఘోర ప్రమాదానికి గురయ్యాయి.. విశాఖపట్నం నుండి వరంగల్ వైపు భారీ ఉక్కు స్తంభాలకు వెళుతున్న కంటైనర్ అదుపుతప్పి పడిపోయింది అందులో స్తంభాలన్నీ రెండు హాటోలపై పడ్డాయి ఈ ఘటనలో సంతోష్ ఆర్తి, కిరణ్ అక్కడికక్కడే మృతిచెందాగా సంతోష్ భార్య క్షమాబాయి కుమారుడు ముఖేష్ తో పాటు మరో ఆటోలోని డ్రైవర్ రాపర్తి సాగర్ తీవ్రంగా గాయపడ్డారు. వీరిని ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చౌహాన్ ప్రాణాలు విడిచాడు.. ఈ ప్రమాద ఘటనపై రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# ట్యాపింగ్ కేసులో బిజేపి ప్రభుత్వం సహకరిస్తుందా.!

**మొదటిపేజీ తరువాయి...**

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి 26: బీఆర్ఎస్ పెద్దల్ని బుక్ చేయడానికి తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదంటే అవుననే అనిపిస్తుంది.. ఫోన్ ట్యాపింగ్ కేసులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ పెద్దల్ని బుక్ చేయడానికి తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. ప్రభాకర్ రావు అమెరికా వెళ్లి దాక్కోవడమే కాదు.. పెద్ద మొత్తంలో అమెరికాలో డబ్బులు పెట్టుబడి పెట్టి గ్రీన్ కార్డు కూడా తెచ్చుకున్నారు. దీంతో ఆయన తిరిగి వచ్చే అవకాశాలు కనిపించడం లేదు. ఆయనను రప్పించాలంటే బీజేపి ప్రభుత్వం సపోర్టు చేయాలి. నేరస్తుల అప్పగింత ఒప్పందం ప్రకారం తీసుకు రావాల్సి ఉంది. అయితే కేంద్రం ప్రభుత్వం స్పందిచడంలేదు. కేంద్రం నుంచి ఈ కేసులో సహకారం కోసం పోలీసులు విభిన్నంగా ప్రయత్నిస్తున్నారు. ట్యాపింగ్ బాధితుల్లో బీజేపీ నేతలు కూడా ఉన్నారనిచెబుతున్నారు. పోలీసుల ద్వారా సంకేతాలు పంపుతున్నారు. తాజాగా త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి ఫోన్ ను కూడా ట్యాప్ చేశారని ఏసీబీ అధికారులు తేల్చారు. ఈ మేరకు గవర్నర్ పీఏ నుంచి స్టేట్మెంట్ రికార్డు చేశారు. రైతు చట్టాల రద్దుతో పాటు చాలా కీలక విషయాలపై బీఆర్ఎస్‌కు ముందుగానే సమాచారం అందేది. అది ఎలా అనేది ఇప్పుడు మెల్లగా బయటకు తీస్తున్నారు. గతంలో బీఎల్ సంతోష్ ను అరెస్టు చేయడానికి ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రయత్నించింది. ఆ కేసు అంతా ఫోన్ ట్యాపింగ్ చుట్టే తిరుగుతోందని గతంలో బయట పెట్టారు. ఇప్పుడు గవర్నర్ ఇంద్రసేనారెడ్డి ఫోన్ ట్యాప్ చేసినట్లుగా కూడా చెబుతున్నారు. ఇలాంటి సమయంలో కేంద్రం మరింత చురుకుగా స్పందించి.. ప్రభాకర్ రావును అమెరికా నుంచి రప్పించే ప్రయత్నాలకు సహకారం ఇవ్వాలని.. ప్రభాకర్ రావును రప్పిస్తే కేసు సగం సాల్వ్ అయిపోతుందని భావిస్తున్నారు. మరి కేంద్రంలోని బీజేపి సహకరిస్తుందా .. వేచిచూద్దాం..

# దేశం కోసం బీజేపీ చేసింది ఏముంది.!




బెంగళూరు, యదార్థ వాది ప్రతినిధి, జనవరి 26: దేశ స్వాతంత్ర్యం కోసం కానీ, ఆర్థిక, సామాజిక వృద్ధి కోసం కానీ బీజేపీ పార్టీ చేసిందేమీ లేదని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. బీజేపీ అన్ని రాజ్యాంగ విలువలను తుంగలోకి తొక్కిందని అన్నారు. రిపబ్లిక్ డే సందర్భంగా కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కార్యాలయంలో త్రివర్ణ పతాకావిష్కరణ అనంతరం కాంగ్రెస్ కాంగ్రెస్ కార్యకర్తలను ఉద్దేశించి ఖర్గే మాట్లాడుతూ, ఇండియాకు స్వాంతంత్ర్యం తెచ్చింది, దేశ ఐక్యత కోసం పోరాటం సాగించిందీ కాంగ్రెస్ పార్టీయేనని, ఇటీవల పలువురు నేతలు ముఖ్యంగా కేంద్ర హోం మంత్రి అమిత్‌షా రాజ్యాంగాన్ని అవమానించిన తీరుచాల బాధాకరం. భారత రాజ్యాంగ నిర్మాతపై దిగజారుడు వ్యాఖ్యలు చేశారని, అప్పుడు నేను పార్లమెంటులోనే ఉన్నాను. మీరు అంబేద్కర్ నామజపం చేస్తున్నారు.. భగవంతుడి జపం చేస్తే స్వర్గంలో చోటైనా దక్కుతుందని అమిత్‌షా మాట్లాడారని, వీళ్లు దేశ స్వాంతత్రానికి గానీ, ఆర్థిక, సామాజిక వృద్ధి కోసం చేసిందేమీ లేదఅని ఖర్గే అన్నారు. రిపబ్లిక్ డే ప్రాధాన్యతను ఖర్గే వివరిస్తూ, రాజ్యంగానికి దేశప్రజలంతా కట్టుబడి ఉంటాలని, కానీ కొన్ని కారణాల వల్ల రాజ్యాంగ విలువలన్నింటినీ బీజేపీ సారథ్యంలోని కేంద్రం తుంగలోకి తొక్కిందని అన్నారు. పౌరుల హక్కులు, ముఖ్యంగా మహిళలకు రాజ్యాంగ ప్రసాదించిన స్వేచ్ఛను దిగజార్చారని విమర్శించారు. ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్‌ను మారుస్తామని ప్రధాని మోదీ చెబుతున్నప్పటికీ 5వ స్థానం నుంచి కదలడం లేదని అన్నారు. యూపీఏ హయాంలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న దేశాన్ని ఐదో స్థానానికి నెట్టేశారని విమర్శించారు. బడా వ్యాపారులు, శక్తివంతులకు గరిష్ట ప్రయోజనాలు చేకూరుస్తూ పేదలను పట్టించుకోవడం లేదని అన్నారు. జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని కార్యకర్తలందరూ అందిపుచ్చుకోవాలని ఈ సందర్భంగా అయన పిలుపునిచ్చారు.

సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 26: సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మన అమ్మ ఆసుపత్రి ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ సుధీర్ కుమార్ జాతీయ జెండాను ఆదివారం ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతమాత, రాజ్యాంగం గొప్పతనం గురించి తెలిపారు. కుల మతాలకతీతంగా, రాజ్యాంగం ఏర్పాటు లో రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశేషమైన కృషి ప్రపంచానికే స్ఫూర్తిదాతగా నిలిచాడని కొనియాడారు. దేశం పట్ల ప్రతి ఒక్కరు బాధ్యత కలిగి ఉండాలని, కుటుంబ విలువను కాపాడుతూ, పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతూ ప్లాస్టిక్ నిషేదానికి కృషి చేయాలని తెలిపారు. స్వదేశీ ఉత్పత్తులు, వినియోగంపై అవగాహన కల్పించారు. ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఓటు హక్కు ఆవశ్యకతపై శనివారం ప్రజాస్వామ్య వ్యవస్థ లో ప్రతి ఒక్కరు ఓటు హక్కు ను వినియోగించుకోవాలని మన అమ్మ ఆస్పత్రిలో పనిచేసే సిబ్బందికి ఓటింగ్ ప్రక్రియపై ఏర్పాటు చేసిన ఎన్నికలో ఎన్నికల్లో పాల్గొని గెలుపొందిన మన అమ్మ ఆస్పత్రి సిబ్బంది సంధ్య, రమేష్, నాగు, నాగమణి, లింగస్వామి,లకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సృజన్, రాజేష్, శివ, రామన్న, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# 50 సంవత్సరాల నాటి స్నేహ వసంతం.

## -భావోద్వేగాల మధురస్మృతుల సంతసం




సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 26: 1975-76 సంవత్సరపు 10వ తరగతి విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం 50 వసంతాల పిదప స్నేహితులు కలుసుకొని భావోద్వేగాలతో కన్నీటి పర్యంతమైన వేదిక అనేక మధురస్మృతులతో ప్రతి ఒక్కరిని విస్మయపరిచింది. ఆదివారం శ్రీ గ్రాండ్ బ్యాంక్ విత్ హాల్ నందు ప్రభుత్వ ఉన్నత పాఠశాల నెంబర్ 2 బ్యాచ్ స్వర్ణోత్సవ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ప్రస్తుతం 65 సంవత్సరాల వయసులో ఉన్న ఆనాటి విద్యార్థిని, విద్యార్థులు కలుసుకొని అలనాటి అనుభవాలను పంచుకొని హాస్యపు జల్లులను కురిపించారు. ఈ వేదికగా ఈ వృద్ధ విద్యార్థులు 90 సంవత్సరాల తమ గురువులు ఎన్ లక్ష్మయ్య వీ దేవయ్, చిన్నయ్య సార్లను ఘనంగా సత్కరించి పాదాభివందనం చేసి గురుభక్తిని చాటుకున్నారు. ఈ కలయికలో అందరూ ఉద్యోగ విరమణ పొందిన వారే తహసీల్దారులు ఉపాధ్యాయులు ఉద్యోగులు వ్యాపార ప్రముఖులుగా ఉండడం విశేషం. ఈ కార్యక్రమంలో నాటి విద్యార్థులు ఏ జ్ఞాన భాస్కర్, గుండా రమేష్, గజ్జల రవీందర్, ఎన్ రంగారావు, పద్మ, కిరణ్మయి, శారద, రేణుక, నంద్యాల దయాకర్ రెడ్డి, యామా ప్రభాకర్, సత్యం, శ్రీనివాస్, సత్తిరెడ్డి, మధు గురునాథం, సాతునూరి బిక్షం, పల్లెర్ల ప్రసాద్, తోట వెంకట రమణ, యాదగిరి, లక్ష్మినారాయణ తదితరులు 50 మంది పాల్గొని ఆనందాల వేదికగా ఆద్యంతం ఉత్సాహభరితంగా నిర్వహించారు ఈ వేదికపై అందరూ తాత ముత్తాతలు నాయనమ్మలు అమ్మమ్మలు గా ఒకరినొకరు పలకరించుకొని ఆనంద భాష్పాలతో తమ ఆప్యాయతలను పంచుకున్నారు.

# ఘనంగా 76వ భారత గణతంత్ర దినోత్సవం.

## పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.



నల్గొండ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 26: 76వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నల్గొండ పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు . ఈ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి ఇచ్చిన సందేశంలో ఆమె మాట్లాడుతూ నల్గొండ జిల్లా అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా చేపడుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. రాష్ట్ర రోడ్డు ,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి ,జిల్లాలోని శాసనసభ్యులు, ప్రజలు ,ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలందరి సహకారంతో జిల్లా అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా వివిధ శాఖలు వారి అభివృద్ధిని తెలిపే విధంగా శకటాలను ప్రదర్శించడం జరిగింది. అంతేకాక పాఠశాల విద్యార్థులు సంస్కృతి కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది .గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ స్టాల్స్ ను ఏర్పాటు చేయడం జరిగింది. అంతకుముందు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీస్ మైదానంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ ,మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ,అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, ఆర్డీఓ వై. అశోక్ రెడ్డి ,జిల్లా అధికారులు ,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



నిజామాబాద్ రూరల్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 26: నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలంలోని సితాయిపేట్ గ్రామం ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాల పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన ఆరు గ్యారంటీలల్లో 4 సంక్షేమ పథకాలను మంజూరు చేసినట్లుగా అధికారులు తెలిపారు. ఇందులో లబ్ధిదారులకు రైతు భరోసా 254, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 50, కొత్త రేషన్ కార్డులు 93,ఇందిరమ్మ ఇల్లు 125 లబ్ధిదారులకు గాను ప్రొసీడింగ్ కాఫీలను జనవరి 26న ఘనతంత్ర దినోత్సవ సందర్బంగా అందజేశారు. ఇందులో లబ్ధిదారులకు అందవలసిన కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అనర్హులకు ఇవ్వడంతో లబ్ధిదారుల్లో ఆందోళన మొదలైంది. మొదట లబ్దిదారుల జాబితాను తయారు చేసి రాత్రికి రాత్రే సర్వే చేసి మార్పులు చేసినట్లు లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేసారు. ఇండ్లను నిర్మించుకోవడానికి స్తోమత లేక పూరి గుడిసెల్లో సంవత్సరాల పొడవున నివాసముంటున్నామని అర్హులను గుర్తించలేక అధికారులు విఫలమైనట్లు సంక్షేమ పథకాల పంపిణీ కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులు వెల్లడించారు. నమ్మి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు వేసినందుకు మా బ్రతుకులతో చెలగాటం ఆడుతున్నట్లు మండిపడ్డారు. మహిళల ప్రభుత్వమని నమ్మించి నట్టేట ముంచిండు అంటున్న మహిళలు. ఈసారి స్థానిక సర్పంచ్ ఎలక్షన్లలో కాంగ్రెస్ ప్రభుత్వ నాయకులు ఓట్లు అడగడానికి ఇంటికి వస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి కాంగ్రెస్ నాయకులకు తగిన బుద్ధి చెప్తామని మమ్మల్ని ఆదరించి హక్కున చేర్చుకుచేనే ప్రభుత్వ నాయకులనే గెలిపించుకుంటామని అర్హులైన లబ్ధిదారులు అన్నారు. సంక్షేమ పథకాల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రోడ్డుమీద జీవితాలను చిందరవందర చేస్తున్నట్లు అర్హులైన లబ్ధిదారులు ఆవేదన చెందారు. సాఫీగా కొనసాగుతున్న సంక్షేమ పథకాల పంపిణీ కార్యక్రమాల్లో అర్హులైన లబ్ధిదారులు ఆందోళన చేయడంతో అర్హులైన లబ్ధిదారులు ఆవేదన చెందకూడదని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఐదు సంవత్సరాలలో ఐదు విడతలుగా నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని అర్హులైన లబ్ధిదారులు కొందరి అధికారుల లేదా సాంకేతిక వైపరీత్యం కారణంగా తప్పిదాలు జరిగి ఉండవచ్చునని స్థానికంగా ఉన్న పార్టీ కార్యకర్తలు అర్హులైన లబ్ధిదారులను గ్రహించి అర్హుల జాబితాను తయారుచేసి విడతల వారీగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందజేస్తామని ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆర్మూర్ చిన్న బాలరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్పల్లి మండల తాసిల్దార్ బి.మాలతి, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎంపీడీవో బాలకృష్ణ, ధర్పల్లి గ్రామపంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆర్మూర్ చిన్న బాలరాజ్ , సొసైటీ చైర్మన్ చెలిమెల చిన్నారెడ్డి, ప్రభుత్వ కార్యాలయ అధికారులు పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# దేశంలో కమ్యూనిస్టు పార్టీలు ఐక్యం కావాలి



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 26: కేరళ రాష్ట్రంలోని అలువ పట్టణంలో యం ఎం. సి .ఏ . హాలులు నాలుగు రోజులపాటు జరుగుతున్న.సి సి సి జాయింట్ కేంద్ర కమిటీ సమావేశాలకు కామ్రేడ్. గంగాధరన్. ఆర్.ఎం.పి.ఐ అధ్యక్షతన జరిగింది. ఎంసీపీఐయు. జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్. ఆర్ఎంపిఐ. జాతీయ నాయకులు. హాజరై మాట్లాడుతూ దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలంటే కమ్యూనిస్టు పార్టీలు ఐక్యం కావాల్సిన అవసరం ఉందని. సామ్రాజ్యవాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. నూతన ఆర్థిక విధానాలకు సామ్రాజ్యవాదులు ప్రపంచవ్యాప్తంగా శ్రీలంక బంగ్లాదేశ్ నేపాల్ న వచ్చిన పరిణామాలలో వామపక్ష కమ్యూనిస్టు పార్టీలు ఐక్యం లేకపోవడం మితవాద శక్తులు మితిమీరిపోయి నిరుద్యోగం పెరిగిపోయి వామపక్ష నేతలు లేనందున ఫ్రాన్స్ లో ఇజ్రాయిల్లు లక్షలాది మంది పాలస్తీనాకు అనుకూలంగా వచ్చిన మతోన్మాద శక్తులు బలపడటానికి కమ్యూనిస్టు లేకపోవడం బాధాకరమని అన్నారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత భారతదేశంలో పేదరికం బాగా పెరిగిపోయి నూతన ఆర్థిక విధానాలను బిజెపి .ఆర్ఎస్ఎస్ .నడిపిస్తుందని సిపిఎం. సిపిఐ పార్టీలు బలమైన వేదిక ఏర్పాటు చేయలేకపోయినందున .బిజెపి కాంగ్రెస్ బలపడుతుందని అందువల్ల ఆర్థిక పోరాటా ఉద్యమాలు. సైద్ధంతిక పోరాటాలు జరపవలసిన అవసరం ఉందని. గతంలో త్రిపుర. పశ్చిమ బెంగాల్. రాష్ట్రాలలో కమ్యూనిస్టు పార్టీలు అధికారంలోకి వచ్చినప్పటికీ. ప్రజా సమస్యలను పరిష్కారం చేయడంలో విఫలమైనందున ప్రజలకు దూరం కావడం జరిగిందని. ప్రజల సమస్యలు పరిష్కారం చేస్తే తప్ప ప్రజలు కమ్యూనిస్టు పార్టీలను గుర్తించే పరిస్థితిలో లేరని. మితవాద పార్టీలు బలపడుతున్నాయని. కేరళలో ఎల్ డి ఎఫ్ కన్వీనర్. ఆర్.ఎస్.ఎస్ .తో సంబంధాలు పెట్టుకోవడం చాలా బాధాకరమని అన్నారు. ఈ సమావేశాలలో ఎం సిపిఐ యూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాద గోని రవి. ఆంధ్ర రాష్ట్ర కార్యదర్శి నాగభూషణం. పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు. వరి కుప్పల వెంకన్న. కుంభం సుకన్య. ఉపేందర్ రెడ్డి. నాగరాజు. ఖాదర్ బాషా. 12 రాష్ట్రాల రాష్ట్ర కార్యదర్శులు. కేంద్ర కమిటీ సభ్యులు హాజరైనారు.



నిజామాబాద్ రూరల్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 26: దేశమంతట జనవరి 26న గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ ఉత్సవాన్ని ప్రభుత్వ,ప్రైవేటు కార్యాలయాలలో దేశభక్తిని చాటే విధంగా ఉత్సాహంగా జరుపుకుంటున్న వేళ. ఇదే కోణంలో పల్లెల్లో అందాలు ప్రపంచానికి తెలుస్తుంటే భారత నడిఒడ్డుపై రక్తాన్ని చిందించి తమ ప్రాణాలను ఫలంగా పెట్టి పోరాడి సాధించిన ఈ దేశ స్వాతంత్ర్యపు చిహ్నాన్ని గణతంత్ర దినోత్సవ సందర్భంగా రేకుల పల్లి గ్రామంలో ఎస్సీ వాడలోని ఎస్సీ సంఘం సమీపంలో పల్లె దవఖాన ముందర జాతీయ జెండాను ఎగరవేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు రేకుల పల్లి స్థానికులు తెలిపారు. దేశ నలుమూలల చాటిచెప్పే మన దేశ ఔన్నత్యాన్ని, కీర్తిని పరాయి దేశస్థులు కొనియాడుతుంటే మనదేశంలో కొన్ని చోట్ల ఇలాంటి సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి. జాతీయ జెండాను ఎగురవేయకుండా నిర్లక్ష్యం వహించిన ఉద్యోగులపై ప్రభుత్వం చొరవ తీసుకొని తగిన బుద్ధి చెప్పాల్సిందిగా గ్రామస్థులు అధికారులను కోరుతున్నారు.

# ధర్పల్లి లో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ



నిజామాబాద్ రూరల్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 26: నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలంలో జనవరి 26న గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ గణతంత్ర దినోత్సవాన్ని దేశమంతట 1950 జనవరి 26 న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజుగా ప్రతీ సంవత్సరం కన్నుల పండుగగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయంలో కుల, మత,బేదాలు లేకుండా లౌకికవాదంతో,ఐకమత్యంగా ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల ముందు జాతీయ జెండా ఎగురవేసి దేశ ఖ్యాతిని దేశ పౌరులు చాటి చెప్పారు. ఈ ఉత్సాహభరితమైన పండుగను జరుపుకోవడానికి ఎందరో మహనీయులు తమ ప్రాణాలను తృణప్రాయంగా, భావించి స్వరాజ్య యజ్ఞంలో సమిధులైన గొప్ప వ్యక్తులను స్మరించుకునే రోజుగా ప్రతిఘటిస్తారు. ఈ ఆదర్శవంతులైన అమరవీరులను వారి ఆశయాలను దేశ పౌరులు ఎంతమంది పాటిస్తున్నారు? ఆంగ్లేయులు వదిలేసిన అనవసరమైన టెక్నాలజీని స్నాప్ చాట్,ఇంస్టాగ్రామ్, పేస్ బుక్, వాట్సప్ వాటిపై శ్రద్ధ చూపి అందమైన జీవితానికి మారని మచ్చగా యువత మారుతున్నారు. నేటి బాలలే రేపటి పౌరులుగా ఆదర్శవంతమైన జీవితానికి పునాదివేసే చిరుప్రాయాలు,చూస్తుండగానే ప్రాణాలు పోతుంటే ఎటు పోతుంది ఈ భారత స్వాతంత్ర్యం.తుపాకి తూట్లకు ఎదురెళ్లి స్వాతంత్ర్యపు హక్కులను మనకిచ్చి మన బ్రతుకుల్లో వెలుగును నింపిన అమరవీరులకు మనమేమిచ్చాం? మన దేశాన్ని పరాయి దేశస్థులు కొనియాడుతుంటే? మనమేమో ఆంగ్లేయుల పాలనలో వదిలివేసిన సంస్కృతిని కొనియాడుతున్నాం. ఇదేనా మనకు నేర్పిన మన దేశ సంస్కృతి. పరాయి దేశస్తులకు కడుపు నింపి స్వాగతించే మహెూన్నతమైన కుటుంబమే మన భారతదేశం అని భారత దేశ గొప్ప తనాన్ని ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగులు విద్యార్థులకు తెలియజేశారు.

# రాష్ట్రం అప్పుల కుప్పగా మారింది



మిర్యాలగూడ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 26: 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆదివారం జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాల్గొని డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్ తో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం గణతంత్ర దేశంగా ఏర్పాటై నేటితో 76 సంవత్సరాలు పూర్తిచేసుకుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై 10 ఏళ్లు పూర్తవుతున్నా, రాష్ట్రం అప్పుల కుప్పగా మారిపోయి చిన్నా భిన్నం అయిపోయిందన్నారు. గత ఏడాది నుంచే రాష్ట్రంలో ప్రజా పాలన మొదలైందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసిన 4 సంక్షేమం పథకాలను రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లాంటి పథకాలు అమలు చేస్తూ మరో సారి ప్రజా ప్రభుత్వమని రుజువు చేసిందన్నారు.మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా పలు చోట్ల వేడుకల్లో పాల్గొన్నారు.. కార్యక్రమంలో నాయకులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యదార్థవాది తెలుగు దినపత్రిక

సోమవారం 27-01- 2025

# ఘనంగా 76వ గణతంత్ర వేడుకలు



మిర్యాలగూడ, యదర్థవాది ప్రతినిధి, జనవరి 26: మిర్యాలగూడ డివిజన్ లో 76వ గణతంత్ర దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక కోర్టు సముదాయంలో ఐదో అదనపు జిల్లా జడ్జి జి. వేణు, పోలీసు సబ్ డివిజన్ లో డిఎస్పి రాజశేఖర్రాజు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎన్.హరిబాబు, మున్సిపాలిటీలో కమిషనర్ ఎండీ.యూసుఫ్, మండల పరిషత్ లో ఎంపిడిఓ శేషగిరిశర్మ, వ్యవసాయశాఖ డివిజన్ లో ఎడిఎ దేవ్ సింగ్, పశువైద్యశాలో అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శంకర్ రావు, ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్. శ్రీనివాస్, వైద్యారోగ్య శాఖ డివిషన్లో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ గీతావని, ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టులో పిఓ రేఖల మమత, విద్యుత్ డివిషన్లో డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాస్ సుధీర్ కుమార్, ప్రభుత్వ కెఎన్ఎం డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ భీమార్జునరెడ్డి, బిఆర్ఎస్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి నల్లమోతు భాస్కర్ రావులు జాతీయ పతాకాలను ఎగురవేశారు. మిఠాయిలు పంపిణీ చేశారు.

# ప్రభుత్వ భూములు కాపాడుకుందాం

### -మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్



మిర్యాలగూడ, యదర్థవాది ప్రతినిధి, జనవరి 26: ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురి కాకుండా కాపాడుతున్నామని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ అన్నారు. ఆదివారం స్థానిక సబ్ కలెక్టరేట్ లో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆబాది, ప్రభుత్వ స్థలాల్లో అక్రమంగా ఉన్న నిర్మాణాలు తొలగించడం జరిగిందన్నారు. మిర్యాలగూడ పట్టణం, మిర్యాలగూడ, దామరచర్ల, నిడమనూరు మండలాల్లో ఎటిటిఐ భూములను స్వాధీనం చేసుకున్నామని, రక్షణ చర్యలు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశామని, కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. తిరుమలగిరి సాగర్ మండలంలో పైలెట్ ప్రాజెక్టుగా సర్వే నిర్వహించి 2723 మంది 2364 ఎకరాలలో చట్ట విరుద్ధంగా ఉన్న నమోదును తొలగించామని తెలిపారు. ధరణి పెండెన్సీ 80 శాతం ఉండేనని తగ్గించామని తెలిపారు. మిర్యాలగూడ డివిజన్ సీనియర్ సిటిజన్ సమస్యలుఅధికంగా ఉన్నవని పరిష్కరించామని తెలిపారు. రాజీవ్ చౌక్ నుండి రంగన్న కాలనీ రోడ్డు వరకు రోడ్డు వెడల్పు పనులు చెప్తున్నామని సహకరించాలని కోరారు. అనంతరం డివిజన్, కార్యాలయ అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ లు పాల్గొన్నారు.

# చిల్లాపురం ప్రాథమిక పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలు



మిర్యాలగూడ, యదర్థవాది ప్రతినిధి, జనవరి 26: మిర్యాలగూడ మండలం చిల్లాపురం గ్రామపంచాయతీ కార్యాలయం నందు మరియు ప్రాథమిక పాఠశాలలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, ముఖ్యఅతిథిగా పారిశ్రామికవేత్త రామాలయం గుడి చైర్మన్ సాతునూరి వెంకటేశ్వర్లు మరియు ప్రధానోపాధ్యాయులు కందుల వెంకట్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి జిల్లా రామ్మోహన్, మాజీ సర్పంచ్ అనూష రేణు బాబు తో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు, సాతునూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారతదేశాన్ని ప్రపంచంలోనే గొప్ప సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా నిలుపుకునేందుకు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సారథ్యంలో భారత రాజ్యాంగం 1950 జనవరి 26న అమలులోకి తెచ్చుకోవడం జరిగిందని గుర్తు చేశారు, భారతదేశ స్వతంత్రం కోసం పోరాటం చేసిన అమరవీరులకు మరియు రాజ్యాంగాన్ని నిర్మించిన రాజ్యాంగ వేతలకు ఈ సందర్భంగా పారిశ్రామికవేత్త రామాలయం గుడి చైర్మన్ సాతునూరి వెంకటేశ్వర్లు జోహార్లు అర్పించారు అనంతరం పాఠశాల విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు.పాఠశాలలోని విద్యార్థులకు తన సొంత ఖర్చులతో సాతునూరి వెంకటేశ్వర్లు విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కందుల వెంకట్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి జిల్లా రామ్మోహన్, మాజీ సర్పంచ్ మల్లికంటి అనుష రేణు బాబు ఆదర్శ కమిటీ చైర్మన్ మౌనిక, మాజీ చైర్మన్ మల్లికంటి సుధాకర్, మాజీ విద్యా కమిటీ చైర్మన్ జెకె రాజు ఉపాధ్యాయులు శ్రీనివాసరాజు, అంబటి శ్రీనివాసు, ఆశలత, అంగన్వాడి టీచర్ సైదమ్మ, అనుముల సతీష్, , సైదులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# పేదలందరికీ సంక్షేమ పథకాలు

**-లబ్ధిదారుల ఎంపికలో రాజకీయాలకు తావులేదు**

**-అత్యంత నిరుపేదలకే తొలి ప్రాధాన్యం**

**-ఆకస్మికంగా జోగిపేట్ హాస్పిటల్‌ను తనిఖీ**

**-ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా**



సంగారెడ్డి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 26: పేదలందరికీ సంక్షేమ పథకాల ఫలాలను అందజేస్తామని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ భరోసానిచ్చారు. లబ్దిదారుల ఎంపికలో అత్యంత నిరుపేదలకే ప్రథమ ప్రాధాన్యత ఇస్తామన్నారు. రాజకీయాలకు, పార్టీలకు సంబంధం లేకుండా లబ్దిదారులను ఎంపిక చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి పథకాలు అందజేసే బాధ్యత ప్రభుత్వానిదేనని, ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు. ఈ మేరకు ఆదివారం సంగారెడ్డి జిల్లా, పుల్కల్ మండలంలోని ఇసోజిపేట, అందోల్ మండలంలోని నేరేడిగుంట గ్రామాల్లో జరిగిన ప్రజా పాలన కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకాలను ఆయన ప్రారంభించారు. ఆయా పథకాల లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గణతంత్ర దినోత్సవం నాడే కొత్త పథకాలను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం సమ ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. ఓ వైపు రాష్ట్ర అభివృద్ధి కోసం అంతర్జాతీయ సంస్థల నుంచి పెట్టుబడులను ఆకర్షిస్తూనే, మరోవైపు పేదల బతుకుల్లో వెలుగులు నింపేందుకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. విద్య, వైద్యం, రోడ్లు, తాగునీరు, సాగునీరు వంటి మౌలిక వసతులు కల్పిస్తూనే, పేదలకు అండగా ఉండేందుకు రుణమాఫీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, రైతు భరోసా వంటి పథకాలను అందజేస్తున్నామన్నారు. గతంలో జరిగినట్టుగా ప్రజా ధనం వృథా అవ్వకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. రియల్ ఎస్టేట్ వెంచర్లు, రాళ్లు, రప్పలు, గుట్టలు, క్రషర్లు ఉన్న భూములను తొలగించి, రైతులు పంట పండించే ప్రతి ఎకరాకు రూ.12 వేల చొప్పున



రైతు భరోసా ఇవ్వబోతున్నామని తెలిపారు. ప్రతి రైతు ఖాతాలోనూ త్వరలో రైతు భరోసా నగదు జమ అవుతాయన్నారు. ఉపాధి హామీ పని చేసుకుంటున్న భూమి లేని నిరుపేదలకు సంవత్సరానికి రూ.12 వేల చొప్పున ఇస్తామని తెలిపారు. అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇస్తామని మంత్రి హామీ ఇచ్చారు. లబ్దిదారుల ఎంపికలో అత్యంత నిరుపేదలకే ప్రథమ ప్రాధాన్యత ఇస్తామన్నారు. రాజకీయాలకు, పార్టీలకు సంబంధం లేకుండా లబ్దిదారులను ఎంపిక చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. ఎలిజిబిలిటీ ఉన్న ఒక్క కుటుంబానికి కూడా అన్యాయం జరగనీయొద్దన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి పథకాలు అందజేసే బాధ్యత ప్రభుత్వానిదేనని, ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు. ఇళ్లు అనేది ఎన్నో ఎమోషన్స్‌తో కూడుకుని ఉన్న కల అని, ఆ కలను నెరవేర్చే బాధ్యతను రేవంత్‌రెడ్డి సర్కార్ తీసుకుందన్నారు. లబ్దిదారులు వర్షకాలానికి ముందే ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించుకోవాలని మంత్రి సూచించారు. ఇందుకు అనుగుణంగా సకాలంలో వారికి డబ్బులు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇళ్లు నిర్మించుకోవడానికి జాగాలేని పేదలకు, స్థలం కేటాయిస్తామని మంత్రి తెలిపారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో స్థలంలేని పేదలకు స్థలం కేటాయించి, ఇండ్లు నిర్మించి ఇచ్చిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఇసోజిపేట, నేరేడుగుంటలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమాల అనంతరం వట్‌పల్లిలో నూతనంగా నిర్మిస్తున్న కమ్యునిటీ హెల్త్ సెంటర్(30 బెడ్ల హాస్పిటల్) భవన నిర్మాణ పనులను మంత్రి పరిశీలించారు. ఇక్కడ నిర్మాణ పనుల కోసం రూ.11.5 కోట్లు కేటాయించామని ఆయన తెలిపారు. పనులను స్పీడప్ చేయాలని, వీలైనంత తొందరగా హాస్పిటల్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఆ తర్వాత జోగిపేట్ ఏరియా హాస్పిటల్‌ను మంత్రి తనిఖీ చేశారు. హాస్పిటల్‌లో ఉన్న పేషెంట్లతో మాట్లాడిన మంత్రి, వైద్య సేవలు, ఇతర సదుపాయాలపై ఆరా తీశారు. పేషెంట్లు, వారి అటెండర్లతో డాక్టర్లు, సిబ్బంది వ్యవహరిస్తున్న తీరు ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు. పేషెంట్లకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని, అవసరమైన అన్ని రకాల సదుపాయాలను అందుబాటులో ఉంచుకోవాలని డాక్టర్లకు సూచించారు. సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలన్నారు. మెడికల్ కార్పొరేషన్ నుంచి అవసరమైన అన్నిరకాల మందులు, సర్జికల్ వస్తువులు వస్తున్నాయా? లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అన్ని రకాల మెడిసిన్, సర్జికల్స్, రీఏజెంట్స్‌ను కొనుగోలు చేస్తోందని, అవ్వి అవసరమైన పేషెంట్లకు ఉపయోగపడాల్సిందేనన్నారు. మందులు లేవని పేషెంట్లను మఠ్రగొడితే, బాధ్యులపై చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు

# వివాహానికి ఆమోదించకపోతే ఆత్మహత్యకు ప్రేరేపించినట్లు కాదు



న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, భారతీయ శిక్షాస్మృతి(ఐపిసి)సెక్షన్ 306 ప్రకారం వివాహానికి ఆమోదించకపోవడం ఆత్మహత్యకు ప్రేరేపించడం కాదని సుప్రీంకోర్టు పేర్కొంది. తన కుమారుడితో వివాహాన్ని వ్యతిరేకించడంతో పాటు ఆ యువతి ఆత్మహత్యకు ప్రేరేపించిందని ఆరోపిస్తూ ఓ మహిళపై దాఖలైన చార్జిషీట్‌ను కోర్టు కొట్టివేసింది. చార్జిషీట్, సాక్షుల వాంగ్మూలాలు సహా రికార్డులో ఉన్న పత్రాలన్నింటినీ పరిశీలించినప్పటికీ.. మహిళకు వ్యతిరేకంగా ఒక్క సాక్ష్యం కూడా లేదని జస్టిస్ బి.వి.నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్ర శర్మలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం పేర్కొంది. ఐపిసి సెక్షన్ 306 కింద నేరం చేయడానికి దూరంగా, పరోక్షంగా అప్పీలుదారు చర్యలు ఉన్నాయని గుర్తించామని పేర్కొంది. యువతి ఆత్మహత్య చేసుకోవడం తప్ప మరో ప్రత్యామ్నాయం లేకుండా అప్పీలుదారు చేసినట్లు సాక్ష్యం లేదని తెలిపింది. వాస్తవానికి, ఈ సంబంధం పట్ల మృతురాలి కుటుంబసభ్యులు అసంతృప్తితో ఉన్నారని పేర్కొంది. తన కుమారుడు, యువతి వివాహం పట్ల అప్పీలు దారు తన అసమ్మతిని వ్యక్తం చేసినప్పటికీ, అది ఆత్మహత్యకు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ప్రేరేపించే స్థాయిలో లేదని పేర్కొంది. మృతురాలికి, ఆమెను పెళ్లి చేసుకోవడానికి నిరాకరించిన మహిళ కుమారుడికి మధ్య తలెత్తిన వివాదాలతో ఈ ఆరోపణలు వచ్చాయి. ఆ మహిళ వివాహాన్ని వ్యతిరేకిస్తున్నారని, మృతురాలిపై అవమానకర వ్యాఖ్యలు చేశారని పిటిషన్‌లో పేర్కొన్నారు.

# రైల్వే శాఖ చీఫ్ ఫార్మాసిస్ట్ నేత్రదానం.

హైదరాబాద్, యదర్థవాది ప్రతినిధి, జనవరి 26: సికింద్రాబాద్ కు చెందిన శ్రీమతి పద్మారాణి (59) అనారోగ్యంతో ఆదివారం నాడు మెట్టుగూడ సికింద్రాబాద్ లోని రైల్వే హాస్పిటల్ నందు మరణించారు. ఈమె రైల్వే శాఖ లో చీఫ్ ఫార్మా సిస్ట్ గా పనిచేస్తున్నారు. ఈమె కవి, రచయిత, కార్టూనిస్ట్ గా ఉన్నారు. ఈమె మరణించిన విషయం తెలుసుకున్న అమ్మ నేత్ర,అవయవ,శరీర దాన ప్రోత్సాహకుల సంఘం వ్యవస్థాపకులు గంజి ఈశ్వరలింగం, పల్లవోలు రమణ లు కలిసి వాసన్ ఐ బ్యాంకు ద్వారా కార్నియాలను సేకరించారు. ఇందుకు సహకరించిన ఆమె భర్త రాంబాబు, కూతురు రమ్య లకు అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నేత్రదానం కుటుంబ సాంప్రదాయం గా మార్చుకోవాలని, నేత్రదానం చేసి ఇద్దరు కార్నియా అంధుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు..

# నిజమైన నిరుపేదకు ప్రభుత్వ పథకాలు



మేడ్చల్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 26: మీ గ్రామంలో అర్హులు ఎవరు, అనర్హులు ఎవరు అనేది మీకంటే బాగా ఎవరికి తెలియదు, అందుకే గ్రామ సభలు ఏర్పాటు చేసి అనర్హులను తొలగించి, అర్హులను గుర్తించే బాధ్యత గ్రామస్తులైన మీ పైనే ఉన్నదని ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు అన్నారు. ఆదివారం ఘట్కేసర్ మండలంలోని ఘణపూర్ గ్రామంలో ప్రభుత్వం అందించే ఫ్లాగ్ షిప్ పథకాల లబ్దిదారులకు అందించే కార్యక్రమానికి ఫ్లాగ్ షిప్ స్కీమ్స్ స్పెషల్ ఆఫీసర్ శశాంక, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రభుత్వ సలహాదారు కేశవరావును సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు మాట్లాడుతూ మీ గ్రామంలో అర్హులను మీరే గుర్తించాలని అర్హులకు మాత్రమే ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని, అనర్హులను గుర్తించి అధికారులకు తెలియజేయాలని గ్రామస్తులను కోరారు. ప్రజాస్వామ్యంలో ప్రజా పాలన లో మీరు భాగస్వాములు కావాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అందించే రైతు భరోసా, ఇందరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు అయిన సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ అని తెలిపారు.ఈ విడతలో పథకాలురాని వారు నిరాశ చెందవద్దని, తరువాత కూడా అర్హులైన వారు ప్రజాపాలన కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవచ్చుని, ఆ దరఖాస్తులను కూడా పరిగణలోకి తీసుకొని అందులో కూడా అర్హులైన వారికి తప్పకుండా సంక్షేమ పథకాలు అందిస్తామని స్పష్టం చేసారు. అర్హులైన వారికి లబ్ది చేకూర్చే వరకు అధికారులు పనిచేస్తారని తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 4 ఫ్లాగ్ షిప్ స్కీమ్స్ మంజూరు ఇవ్వడంఈరోజు నుండి ప్రారంభమైందని అన్నారు. ఘణపూర్ గ్రామంలోఈరోజురైతు భరోసా 117 మందికి, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 17 మందికి ఇందిరమ్మ ఇళ్లు 117 మందికి,రేషన్ కార్డులు 176 మందికి మొత్తం 427 మంది అర్హులైన లబ్దిదారులకుఈ మంజూరు పత్రాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయఅధికారి చంద్రకళ, జిల్లా పౌర సరఫరాల అధికారి సుగుణబాయి, డిఆర్డిఓ సాంబశివరావు, జిల్లా పరిశ్రమల అధికారి ప్రశాంత్, హౌజింగ్ఈఈ రమణ మూర్తి, ఘట్కేసర్ తహసీల్దారు, ఎంపిడిఓ తదితరులు పాల్గొన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లోని మేడ్చల్ మండలంలో సోమారం గ్రామంలో, శామీర్ పేట మండలంలో పొన్నాల, కీసర మండలంలో బోగారం, మూడుచింతలపల్లిలో కేశవరం గ్రామాలలోఈరోజు 4 ఫ్లాగ్ షిప్ పథకాలను ప్రారంభంచారు. కీసర మండలంలో బోగారం లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడి అర్హులకు మంజూరు పత్రాలు అందజేసారు.